విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 26 నవంబర్, 2023 — 8 పేజీలు

కార్మిక కర్షక వ్యవసాయ కూలీలను విస్మరించే ప్రభుత్వాలపై ఉద్యమించాలి

విజయవాడలో జరుగు మహాధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులను రైతులను వ్యవసాయ కూలీలను పూర్తిగా విస్మరించిందని వారి సమస్యల సాధన కోసం ఈనెల 27 28 తేదీల్లో విజయవాడ జరుగుతున్న మహా ధర్నాలో పెద్ద ఎత్తున వ్యవసాయ కార్మికులు రైతులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.సుబ్రహ్మణ్యం, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయం హెూచిమెన్ భవన్ నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారని కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నదని అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు పనులు దొరకక ఇతర రాష్ట్రాలకు వలసలు పోతున్నారని ఉపాధి హామీ చట్టం ఉన్నప్పటికీ వారికి పనులు కల్పించకపోవడం సిగ్గుచేటని జిల్లాలో అనేక మండలాలు ఉపాధి పనులు కట్టలేదని జరుగుతున్న పనుల్లో కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయని వారన్నారు. అందుకే ఈ సమస్యల సాధన కోసం ఏఐటియుసి, వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు రాష్ట్ర రాజధాని విజయవాడ కేంద్రంలో జరుగుతున్న ఆందోళనలో కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుప ునిచ్చారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ రెడ్డి నాయకులు శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

భూ పంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం

పేదలకు భూముల పట్టాల పంపిణీలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు : ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం కలుగుతుందని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడు లో జరిగిన అసైన్మెంట్ భూములు, ఇనాం భూముల పట్టాల పంపిణీలో ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గాలివీడు మండలంలో తొలివిడతగా అసైన్మెంట్ కమిటీ కి సంబంధించి 118 పట్టాదారులకుగాను 141.36 ఎకరాల విస్తీర్ణపు భూములుకు పట్టాలు అందచేసి,వాటికి సమగ్రమైన రికార్డులతో అందిస్తున్నారన్నారు. ఇనాం భూములకు సంబంధించి 604 మంది పట్టాదారులకు 547.15 ఎకరాల విస్తీర్ణాన్ని రైతులకు పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు. త్వరలో అసైన్మెంట్ రెగ్యులరైజ్ చట్టం ద్వారా 4753 మంది రైతులకు 7982 ఎకరాల విస్తీర్ణణాన్ని పట్టాలుగా అందచేయడం జరుగుతుందన్నారు.

భూ పంపిణీపై గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు

గత ప్రభుత్వం పేదలకు భూ పంపిణీపై చొరవ చూపలేదన్నారు. 2004-2009 కాలంలో వైఎస్ఆర్ హయాంలో పేదలకు భూపట్టాల పంపిణీ జరిగిందని, తరువాత ఒక ఏడాది భూ పట్టాల పంపిణీ జరిగిందని, తరువాత పంపిణీ జరగలేదన్నారు. ఇప్పుడు జగన్ పాలనలో చారిత్రాత్మకంగా భూపట్టాల పంపిణీ జరుగు తోందన్నారు. అన్ని హక్కులుతో ఇస్తున్న భూములను

2లో

సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే

కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సామాన్య జనంలో దివ్యంగులు కూడా ఒక భాగమే అని గుర్తించిన భారత ప్రభుత్వం.. దివ్యంగుల అభివృద్ధి, పునరావాస సేవలతో పాటు.. సాధికారత కోసం పాటుపడు తోందని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి పేర్కొన్నారు. శనివారం "సామాజిక్ అధికారిత షివిర్" కార్యక్రమంలో భాగంగా దేశ వ్యాప్తంగా 20 క్యాంపుల ద్వారా ఎడిఐపి ప్రత్యేక పథకం ద్వారా అలింకో సంస్థ సౌజన్యంతో నాణ్యమైన ఉపకరణాల పంపిణీ చేసే కార్యక్రమానికి వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని జెడ్పి సభాభవన్ లో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రితో పాటు.. గౌరవ అతిథులుగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి అంజాద్ బాషా, రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, లోక్ సభ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి, జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆలింకో డిప్యూటీ జీఎం సంజయ్ సింగ్, కడప ఆర్డీవో మధుసూదన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖా మంత్రి ఏ. నారాయణ స్వామి మాట్లాడుతూ.. సమాజంలో దివ్యంగులు కూడా.. ఒకరుగా ఉండాలన్న.. సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ వ్యాప్తంగా తీసుకురావడం గర్వించదగ్గ విషయం అన్నారు. 16 మాసాల క్రితం జిల్లాకు వచ్చినపుడు దివ్యంగులకు సహాయ ఉపకరణాల అవసరాన్ని గుర్తించి కలెక్టర్ తో చర్చించడం జరిగిందన్నారు. వెంటనే అందుకు సంబంధించిన కార్యాచరణ చేపట్టిన జిల్లా కలెక్టర్.. ఆలింకో ప్రతినిధులతో మాట్లాడి 42 క్యాంపులు, 6509 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఆ మేరకు వారి వారి అవసరాలను గుర్తించి సహాయ ఉపకరణాలను అందివ్వడం జరుగుతోందన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్రంలో దివ్యంగులు ఏ ఒక్కరూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం అని అదే ఆశయంతో ముందుకు సాగుతున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం, ఆలింకో సంస్థ ఔధార్యంతో దివ్యంగులకు సరికొత్త జీవితాన్ని అందించేందుకు ముందుకు రావడం

2

సీనియర్ బాస్కెట్‌బాల్‌లో కేఎస్ఆర్ఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ బాస్కెట్ బాల్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా (ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం) క్రీడా మైదానంలో ఈ నెల 17 నుండి 19 వ తేదీ వరకు జరిగిన మొదటి ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ పురుషులు, మహిళల బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో వైఎస్ఆర్ జిల్లా జట్టు తరపున కేఎస్ఆర్ఎం కళాశాల మహిళల జట్టు తృతీయ స్థానం కైవశం చేసుకున్నట్లు కళాశాల ప్రదానా చార్యులు డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా వారు ఎంపికైన విద్యార్థులను అభినందిచారు. ప్రధమ స్థానంలో నిలిచిన విద్యార్థులు ఎస్. శశికళ, బి. పూర్ణిమ, సీ. కావ్యాంజలి, కే. అనిత కుమారిలను కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) విద్యార్థులను ఉద్దశించి చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

భక్తిశ్రద్దలతో పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గండిక్షేత్రంలో పవిత్రోత్సవాలు భక్తిశ్రద్దలతో ప్రారంభమయ్యాయి. కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో శనివారం రెండోరోజు వేవపారాయణం, యాగశాల ప్రవేశం,ద్వార తోరణం, అగ్ని ప్రిష్ఠ, లఘు పూర్ణాహుతి, తీర్థ ప్రసాదాల వినియోగం జరిగింది. యాగ్నీకస్వామి శ్రీరామానుజాచార్యులు వారి శిష్యబృంం పది మంది సభ్యులతో కలిసి ఆలయ అర్చకుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ఉత్తరప్రదేశ్ కు చెందిన శ్రీరామ్‌దీన్ చౌదరి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో ఈవో ముకుందరెడ్డి దంపతులు, చైర్మన్ రాఘవేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లిలో దొంగలు స్వైర విహారం

షట్టర్లు ఎత్తి వరుసగా లూటీకి పాల్పడ్డ దుండగులు - పలు దుకాణాల్లో లక్షల్లో నగదు, పరికరాలు అపహరణ..

ఒకే రోజు జరిగిన చోరీలతో బెంబేలెత్తుతున్న జనం -పోలీసుల్లో మొదలైన కలవరం

విశాలాంధ్ర-మదనపల్లి : ఉమ్మడి చిత్తూరు జిల్లా, మదనపల్లిలో దొంగలు స్వైర విహారం చేశారు. శుక్రవారం అర్ధ రాత్రి షట్టర్లు ఎత్తి దుకాణాల్లో వరుసగా లూటికి పాల్పడ్డారు. రూ.లక్షల రూపాయల నగదు, విలువైన పరికరాలను దొంగలు దోచుకెళ్లారు. ఒకే రోజు వివిధ దుకాణాల్లో దొంగలు చోరీలకు పాల్పడడంతో పట్టణ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. దొంగల స్వైరబిహారంతో పోలీసుల్లో కలవరం మొదలైంది. ఇన్నాళ్లు స్తపెట్టతగా ఉన్న మదనపల్లి పట్టణంలో దొంగలు పడి ప్రజాధనాన్ని దోచుకుపోవడంతో పోలీసుల పని తీరును బహిర్గతం చేస్తోందని మేధావులు విమర్శలు గుప్పిస్తున్నారు. రాత్రి వేళ పోలీసుల గస్తీలు లేకపోవడంతో పాటు వర్షంకారణంగానే దొంగలు ఈ చోరీలకు పాలపడ్డారని చెప్పకనే చెప్పవచ్చు. ముఖ్యంగా ఓ నేతకు ఇష్టం లేని కారణంగా సీఐ, ఎస్సైలు వెళ్లిపోవడం, స్టేషన్లలో సిబ్బంది కొరత కారణంగా చాలీ చాలని సిబ్బందితో ఉన్న పోలీసులు విధులు నిర్వర్తించలేక సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంటున్నారు. మదనపల్లి పట్టణం నిమ్మనపల్లి రోడ్డు సర్కిల్లో మూడు దుకాణాలు, తారకరామా సర్కిల్ ఎదురుగా ఉన్న రెండు దుకాణాలు, ఎన్టీఆర్ సర్కిల్ లోని ఫోటో స్టూడియో, కదిరి రోడ్డు ప్రశాంత్ నగర్ బోర్డు వద్ద ఉన్న హార్డ్‌వేర్ అండ్ పెయింట్ షాపులో శుక్రవారం రాత్రి దొంగల గుంపు రెండు బృందాలుగా ఏర్పడి. షట్టర్లు తొలగించి ఏకకాలంలో లూటీలకు పాల్పడ్డారు. సుమారు రూ. 7 లక్షలు షాపుల్లో దొరికిన నగదు, విలువైన పరికరాలతో పరారయ్యారు. మదనపల్లిలో వరుస

చోరీల ఘటన తెలుసుకున్న దుకాణాల యజమానులు సంబంధిత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. దొంగలు చోరీలకు పాల్పడ్డ దుకాణాలలో క్లూస్ టీం తో వేలిముద్రలు ఇతర ఆధారాలు సేకరించి దొంగల కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు.

దివ్యంగులు కూడా ఒక భాగమే

ఈ రోజు కడప నగరంలో ఒక గొప్ప కార్యక్రమంలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి నారాయణ స్వామి జిల్లాకు రామడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దివ్యంగుల అవసరాలను తీర్చతగిన అత్యాధునిక సహాయక పరికరాలు పునరావాస సేవలను అందించడం జరుగుతోందన్నారు. కాగా.. అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన ఆప్టిమైజ్డ్ వర్క్‌ఫ్లోలు, అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్ తయారీ సౌకర్యాలతో అధిక నాణ్యత గల పరికరాలను అలిమ్కో సంస్థ ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ. అవయవ లోపాలున్న దివ్యంగులకు కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించే.. బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. జిల్లాలోని 6,509 మంది దివ్యంగుల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం, అలింకో సంస్థ ఔదార్యం, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ బృహత్తర మహా కార్యంగా దిగ్విజయం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.ఏ పివో ప్రభాకర్ రెడ్డిలు, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

భూ పంపిణీతో పేదలకు శాశ్వత ప్రయోజనం

పట్టాలు పొందువారు అధికారులు కు గానీ, సిబ్బందికి గానీ, దళారులుకు గానీ ఏ ఒక్కరికీ లంచాలు కానీ మామూళ్లు ఇవ్వనవసరం లేదన్నారు.మండల కన్వీనర్ మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రపు విశ్వనాథ రెడ్డి, వైస్ ఎంపీపీ గాలి శ్రీనివాసులు,మండల జేసీఎస్ కన్వీనర్లు ఖాదర్ మొహిద్దీన్ (ఎస్.కె), నల్లాబత్తుని వెంకట రెడ్డి, మాజీ ఎంపిపి బండి చిన్న రెడ్డి, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గుమ్మ అమరనాథ్ రెడ్డి,సర్పంచ్‌లు ఉమాపతి రెడ్డి,ఉమా ప్రభాకర్, జానకి రామంజులు రెడ్డి, కామసాని కేశవ రెడ్డి,బాబాపక్రుద్దీన్,దేరంగుల నారాయణ,క్రిష్ణా రెడ్డి,మల్లికార్జున నాయుడు,ఎంపిటిసిలు గడ్డం చంద్ర ప్రకాష్ రెడ్డి, చిన్న రెడ్డి, అరుణ, పేరం అన్న పూర్ణమ్మ,సచివాలయ కన్వీనర్ లు వెంకటాద్రి, పూలికుంట హరినాధ రెడ్డి, రాష్ట్ర వడ్డెలు కార్పొరేషన్ డైరెక్టర్ వల్లేపు నగేష్,వాటర్ షెడ్ చైర్మన్ లు బండి బిసి రెడ్డి, నల్లాబత్తుని రమణా రెడ్డి,వైసీపీ నాయకులు మద్దిరాల భానుమూర్తి రెడ్డి, శివగంగి రెడ్డి, ఆంజనేయరెడ్డి,మోదెం వెంకటేష్, రమణ,వెంకటాద్రి,వెంకట నారాయణ రెడ్డి, బట్టి రమణ, కోశప్షన్ బావపక్రుద్దీన్, సచివాలయ కన్వీనర్ నిజామొద్దీన్,వెంకట నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా, గేట్ నాయుడు, శ్రీహరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-రాజంపేట :ట్రాఫిక్ నిబంధనల పట్ల విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ ముత్యయ్య ఆచారి వివరించారు. భువనగిరి పల్లి ఆర్చి వద్ద గల శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు ఫ్లెక్సీలు చేత బూని ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సుకు పట్టణ సీఐ ముత్యయ్య ఆచారి పాల్గొని మాట్లాడుతూ రహదారివెంట ఎడమవైపు ప్రయాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం రమణయ్య, శ్రీ చైతన్య మొదటి బ్రాంచి ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి, మొదటి బ్రాంచి ప్రిన్సిపల్ స్వాతి, కోఆర్డినేటర్ కుటుంబరావు, డీన్ శివ శంకరయ్య, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇన్చార్జి షబ్బీర్ అహ్మద్,ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్య, ఉపాధికై పోరాటానికి సిద్ధం కావాలి:పిడియస్‌యు

విశాలాంధ్ర-రాజంపేట :విద్యార్థులకు, యువతకు అందరికీ విద్య, ఉపాధికై పోరాటాలకు సిద్ధం కావాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర పిలుపునిచ్చారు. శనివారం ఈ సందర్భంగా పట్టణంలోని నారాయణాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో పి.డి.యస్.యు 4వ మహాసభలను నిర్వహించారు. ఈ సంద ర్భంగా అతను మాట్లాడుతూ పి.డి.ఎ.స్.యు విద్యార్థి సంఘం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ఈ సంఘంలో ఎంతో మంది విద్యార్థులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు.

నూతనంగా ఎన్నికైన పిడియస్‌యు పట్టణ కార్యవర్గం

అనంతరం నారాయణాద్రి కళాశాలలో పిడిఎస్ యు పట్టణ కమిటీ ఏకగ్రీవంగా 13 మందితో ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా హరినితిన్, కార్యదర్శి మహమ్మద్ గౌస్, సహాయ కార్యదర్శి పృథ్వి, ఉపాధ్యక్షులు వి.సుదర్శన్ వై.గంగా గిరి, కోశాధికారి ఎస్. సాదిక్, నగర కార్యవర్గ సభ్యులు ఎం.నరేంద్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు నాగేశ్వర తెలిపారు. కార్యక్రమంలో హెచ్.రాజశేఖర్, కే.రామ్ చరణ్, మోహిత్, బన్నీ, షేక్ మస్తాన్, షేక్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో శనివారం అయ్యప్ప, శివమాల ధారణ చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకుని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. భక్తులకు అన్నదానం చేసిన వరప్రసాద్ ను మనోహర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలోసింగిల్ విండో మాజీ అధ్యక్షులు ఈశ్వరయ్య,వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వెంకట్ సుబ్బయ్య, రసూల్, కోడి రమణ, పార్నపల్లి కిషోర్,చంద్రమౌళి,డానియల్ బాబు,దాసరి చంద్రమౌళివేణు యాదవ్ , నాగరాజు ,ప్రశాంత్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసమే మైనార్టీలు ఇదే వైసీపీ అజెండా

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదరబాషా

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: ఓట్ల కోసమే మైనార్టీలు...ఇది వైసీపీ ప్రభుత్వం అజెండా ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి నాలుగు ఏళ్లుగా గుర్తుకురాని మైనార్టీలు మరో నాలుగు నెలల్లో ఎన్నికలు ఉండగా మైనార్టీలు గుర్తుకు వచ్చారా అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాష వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం ఆయన రాయచోటి టిడిపి కార్యాలయంలో మైనార్టీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మైనార్టీల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.అయితే మరో నాలుగు నెలల్లో ఎన్నికలు ఉండగా వైసీపీ ప్రభుత్వానికి కేవలం ఓట్ల కోసమే మైనార్టీలు గుర్తుకు వచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మండల టిడిపి అధ్యక్షులు మురికి నాటి వెంకటసుబ్బారెడ్డి,టిఎన్ టియూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఫరూక్,పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అతావుల్ల,నియోజకవర్గ ప్రచార కార్యదర్శి ఎస్.ఎం.డి.రఫి,రాజంపేట పార్లమెంట్ ప్రచార కార్యదర్శి మహబూబ్ అలీ ఖాన్,టిడిపి నాయకులు వినయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో కూడా రాణించాలి

విశాలాంధ్ర - మైదుకూరు : అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు క్రీడా సామాగ్రి వాలీ బాల్స్, ఫుడ్ బాల్స్, చెస్, లూడోస్, స్కిప్పింగ్ రోప్, స్నేక్ అండ్ ల్యాడర్స్, వాలీబాల్ మరియు ఫుడ్ బాల్ నెట్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గంగాభవాని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువులతో పాటు, క్రీడల్లో రాణించినప్పుడే శారీరకంగా మానసికంగా, దృఢంగా ఆరోగ్యంగా ఉండగలరని కావున ప్రతి ఒక్కరూ చదువులతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలకు స్వచ్ఛంద సంస్థల సహకారం సంతోషకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యా యులు ఖాజా హుస్సేన్, చలమయ్య, సుశీలమ్మ చారిట బుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు వ్యాయామ ఉపాధ్యాయ రాలు చంద్రకళ, శ్రీనివాసులు, వాగ్దాడం శివశంకర్ పాల్గొన్నారు.

మాకు ప్రాణ రక్షణ కల్పించండి

బాధితులు తమ్మిశెట్టి రేవతి, వెంకటసుబ్బమ్మ, లక్ష్మీపార్వతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇంటి స్థలాలు ఇప్పిస్తానని తమ్మిశెట్టి సుబ్బరాయుడు మోసం చేసినట్లు తిలక్ నగర్ కు చెందిన బాధితులు తమ్మిశెట్టి వెంకట సుబ్బమ్మ, రేవతి, లక్ష్మి పార్వతి పేర్కొన్నారు. శనివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తమ సమీప బంధువైన తమ్మిశెట్టి సుబ్బరాయుడు, అతని భార్య లక్ష్మీదేవి తమకు వైయస్ కాలనీలో 6 సెంట్లు ఇంటి స్థలాలు ఇప్పిస్తామని ఒక్కొక్కరి నుండి 5 లక్షల చొప్పున తీసుకొని మోసం చేశారని ఆరోపించారు. ఇప్పుడు డబ్బులు వెనక్కి ఇవ్వమంటే ఇవ్వకుండా మానసికంగా వేధిస్తూ బెదిరింపులకు దిగుతున్నారని వారు కన్నీటి పర్యతమయ్యారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. డబ్బులు తీసుకుని ఆరు సంవత్సరములు అయిన ఇంతవరకు ఇంటి స్థలము ఇవ్వలేదు అలాగే డబ్బులు అడిగితే మమ్మల్ని చంపుతామని బెదిరిస్తున్నారు వారి వలన మాకు ప్రాణహాని ఉందని మాకు ప్రాణ రక్షణ కల్పించాలని వాపోయారు కావున అతను నుండి మా డబ్బులు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని లేదంటే మాకు ఆత్మహత్య శరణ్యమని కన్నీటి పర్యంతమయ్యారు.

నేడు మానవతా సమావేశం

విశాలాంధ్ర - సుండుపల్లి : నేడు మానవతా నెలవారి సమావేశం నిర్వహిస్తున్నట్లు మానవతా సంస్థ నిర్వాహకులు తెలిపారు నేటి ఉదయం 8:30 గంటలకు సుండుపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఈ సమావేశం నిర్వహిస్తారని కావున మానవతా సభ్యులు హాజరై డిసెంబర్ నెలలో చేయబోయే కార్యక్రమాలపై చర్చిస్తారని కావున మానవతా సంస్థ సభ్యులందరూ హాజరుకావాలని వారు కోరారు.

సిద్ధవటంలో త్వరలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

డాక్టర్ రవి వర్మను కలిసిన అధికారి వెంకటయ్య

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మేజర్ గ్రామ పంచాయతీలో ప్రకృతి వైద్యం పురాతనమైన ఆయుర్వేద ఉచిత శిబిరాన్ని సిద్ధవటం మండలం పలు గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేయాలని శనివారం విజయనగరం నియోజకవర్గం సారి పల్లె గ్రామంలో ప్రకృతి వైద్యుడు (ఆయుర్వేదం) రవిశంకర్ వర్మను కలిసి మా ప్రాంతంలో ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయనకు తెలిపినట్టు రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి వెంకటయ్య తెలియజేశారు. తప్పకుండా మీ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం గ్రామ పంచాయతీఉపసర్పంచ్, మైనారిటీ సోదరుడు హిదాయత్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-రాజంపేట :బోయినపల్లి లో గల అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.స్వర్ణలత మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రీపతి డయాగ్నోస్టిక్ కేంద్రం వారి సహకారంతో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరం నిర్వహించిన శ్రీపతి డయాగ్నోస్టిక్ కేంద్రం వారికి, ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబ్బందికి కళాశాల అధినేత చొప్పా గంగిరెడ్డి, కోశాధికారి అభిషేక్ రెడ్డి, చైర్మన్ రామచంద్రయ్యలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వై.ప్రదీప్ కుమార్, ఆర్.ప్రదీప్ కుమార్, సుధాకర్, డాక్టర్ గిర్రా శేఖర్, డాక్టర్ ఎం.శిరీష, అధ్యాపక మరియు ఎన్ ఎస్ ఎస్ బృందం పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె గౌరీదేవి మహోత్సవం సందర్భంగా శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని బలిజ సంఘం నాయకులు కటిక చంద్ర, కుల్లాయప్ప, కొత్తూరు రెడ్డెయ్య, రాజా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఏటా అమ్మవారికి కార్తీక మాసంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ నెల 23వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తామని, భక్తాలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

భక్తుల కోసం పంచాక్షేత్ర దర్శిని ప్రత్యేక సర్వీసులు

విశాలాంధ్ర-పులివెందుల: కార్తీకమాసం పురస్కరించుకుని ప్రజా రవాణా సంస్థ ఆధ్వర్యంలో భక్తుల కోసం పంచాక్షేత్రదర్శిని పేరిట ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వారు మాట్లాడుతూ ప్రతి సోమవారం అంటూ మూడు సోమవారాలు చొప్పున పులివెందుల నుంచి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను నడుపుచున్నామన్నారు. ఉదయం 5 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరిన ఈ బస్సు యాగంటి, నందవరం, మహానంది, రామేశ్వరం (ప్రొద్దుటూరు) కన్యకతీర్థం పుణ్యక్షేత్రాలకు వెళ్తుందన్నారు. తిరిగి రాత్రి 8గంటల ప్రాంతంలో పులివెందులకు చేరుతుందన్నారు. ఆన్‌లైన్‌లో రిజర్వేషన్ చేసుకునే భక్తులు సర్వీసు నంబరు 5099 సర్వీసు నంబరును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దలకు రూ.500లు, పిల్లలకు రూ.300లు చొప్పున చార్జీ వసూలు చేస్తామన్నారు. ఈ నెల 27, అలాగే వచ్చేనెల 4వ తేదీ అదే విధంగా 11వ తేదీన బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7382867696, 9959225780 సెల్ నంబర్లను సంప్రదించాల్సిందిగా వారు కోరారు.

ఆడపిల్లలను తప్పక చదివించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ఆడపిల్లలను తప్పక చదివించాలని స్వయం సహాయ సభ్యులు పేర్కొన్నారు. స్థానిక మండల సమాఖ్య ఆధ్వర్యంలో జెండర్ ఆధారిత హింస వ్యతిరేక జాతీయ కార్యక్రమంలో భాగంగా శనివారం అందరి చేత జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 18సంవత్సరాలు నిండకుండా ఆడపిల్లకు వివాహం చేయరాదు, మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలి, ఆడపిల్లలను తప్పకుండా చదివించాలంటూ ర్యాలీలో నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ స్వర్ణలత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా వ్యాస రచన పోటీలలో

విజేతలకు బహుమతి ప్రధానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రక్షణ స్వచ్చంద సంస్థ మరియు సిజెపి ఫౌండేషన్ అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ మరియు చైతల్య ఆధ్వర్యంలో రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా భారత రాజ్యాంగం.. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పాత్ర అనే అంశంపై స్థానిక గాంధీ నగర్ స్కూల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించారు ఇందులో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ నిత్యనంద రెడ్డి కార్పొరేటర్లు లక్ష్మయ్య,సుబ్బారాయుడు, శ్యాంసున్, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ 1956 నవంబర్ 26 న భారత రాజ్యాంగం ఆమోదం పొందింది భారత రత్న ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగం ద్వారానే నేడు స్వచ్చా సమానత్వం సౌభ్రాత్వంతో ఉన్నామని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ ఆవశ్యకత తెలుసుకోవాలని తెలిపారు.

ఆడుదాం కార్యక్రమంపై సమీక్ష

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాలపై శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో కమీషనర్ పగడాల జగన్నాథ్, మండల విద్యాశాఖాధికారి శివప్రసాద్, మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డితో పాటు సచివాలయాల నోడల్ అధికారులు, అడ్మిన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ డిసెంబర్ 15వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఈ క్రీడోత్సవాలకు సంబందించి సోమ వారం నుండి క్రీడాకారుల ఎంపిక ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ వంటి క్రీడలకు సంబందించి పురుషులు, మహిళలకు విడివిడిగా పోటీలు ఉంటాయన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు వంట సామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-చెన్నూరు : ప్రభుత్వ పాఠశాల యందు అమలవుతున్న జగనన్న గోరు ముద్ద కార్యక్రమంకు వంట సామాన్లు పంపిణీ చేసినట్లు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా వచ్చిన ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలకు మొట్టమొదటిసారిగా వంట పాత్రలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మండల వ్యాప్తంగా 43 పాఠశాలలకు పాత్రలు సరఫరా చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులు అనుగుణంగా మొత్తం 43 కిట్లు పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి. 1 గంగిరెడ్డి మాట్లాడుతూ వీటిని పాఠశాల యందు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 సునీత మండల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26 నుంచి డిసెంబర్ 2 వరకు భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 26 నుంచి డిసెంబర్ 2 వరకు 13 గ్రామ పంచాయతీలలో భారత సంకల్పయాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హైదరవల్లి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఆఫీస్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సంకల్ప యాత్ర గ్రామాల వారిగా ఇలా ఉన్నాయి. 26 నుంచి గువ్వలచెరువు. కసి రెడ్డి గారి పల్లి. 27న గోపగుడిపల్లి సరస్వతి పల్లి. 28న నల్లగుట్టపల్లి. సుద్దమల్ల. 29న కుమ్మరపల్లి బండపల్లి. 30న చిట్లూరు. నీలకంఠరావు పేట. డిసెంబర్ 1న హసనాపురం రాచపల్లి. 2 కల్పనాయన చెరువు గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. యాత్రలో పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

నేడు మడితాడులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల పరిధిలోని మడితాడులో రేపు 26వ తేదీ అనగా ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రచారం నిర్వహించారు. మడితాడు లోని జనార్ధన్ రాజు మామిడి కాయల మండి ఆవరణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తారన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-బద్వేల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి నవంబర్ 26వ తేదీన ప్రభుత్వానికి అప్పగించిన దినం రోజున భారతదేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని దానిలోని ఆర్టికల్స్ అన్ని సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, దళిత హక్కుల జిల్లా కార్మిక పోరాట సమితి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వెంకటరమణ పేర్కొన్నారు. శనివారం నాడు బద్వేల్ పట్టణంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగంలోని 22 విభాగాలు 12 షెడ్యూల్లు 395 ఆర్టికల్స్ రూపొందించారన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ప్రకారం నేటి ప్రభుత్వాలు పాటించకుండా ఎవరికివారు ఇష్టమైన రీతిలో రాజ్యాంగాన్ని చేస్తున్నారని రాజ్యాంగంలోని ఆర్టికల్ ప్రకారం ప్రజలు నడుచుకొన్నానాడు తప్పక బహుజన రాజ్యాధికారం వస్తుందని కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి పట్టణ కార్యదర్శి మునిరత్నం పాల్గొన్నారు.

మండలానికి వెలుగల్లు నీరు

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని హసనాపురం చెరువుకు శనివారం వెల్లుగల్లు నీరు చేరడంతో రైతులు ఆనందోత్సవం తెలిపారు. మండలంలోని వెల్లుగల్లు నుంచి కాలువల ద్వారా రామాపురం మండలంలోని చిట్లూరు. హసనాపురం గ్రామ పంచాయతీ పరిధిలోనే చిన్న ఎర్ర కుంట. పప్పిరెడ్డి కుంట ఇతర చెరువులకు వెల్లుగల్లు నీరును అధికారులు విడుదల చేశారు. ఈ సంద ర్భంగా కాలవల ద్వారా వచ్చే నేటిని ఆ గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి. పప్పిరెడ్డి రవీంద్ర రెడ్డి. హాజీమ్. సర్పంచ్ ఆంజనేయులు. గ్రామస్తులు పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని రాచపల్లి పంచాయతీ పరిధిలోని ఎంపీయుపి పాఠశాల వద్దా ఈనెల 19వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో స్కూటీ లిస్టు మొరం వెంకట్రాంరెడ్డి కి తీవ్ర గాయాలు అయ్యాయి చికిత్స నిమిత్తం స్థానికుల సహాయంతో కడప సన్ రైజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. మృతునికి భార్య .కుమార్తె. కుమారుడు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండారెడ్డి తెలిపారు.

వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మారుమూల గిరిజన గ్రామమైన ఆరోగ్య పురంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు,అభిషేకం లు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆము నాయక్ తెలిపారు. ఆలయ సమీపంలోని ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు.

అసాంఘిక శక్తుల సమాచారాన్ని పోలీసులకు తెలపాలి: సీఐ

విశాలాంధ్ర-సిద్దవటం : అసాంఘిక శక్తుల సమాచారాన్ని ప్రజలు పోలీసులకు తెలపాలని ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు తెలిపారు. మండలకేంద్రమైన సిద్ధవటంలో శుక్రవారం విజుబుల్ పోలీస్ను నిర్వహించారు. వాహనాలకు సంబందించిన రికార్డులు తప్పనిసరిగా ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కారు డ్రైవర్ కు సీట్ బెల్టు తప్పనిసరి అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శివ ప్రసాద్ రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

శివాలయంలో అన్నదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : కనకదుర్గమ్మ తల్లికి మొక్కుబడి సంధర్బంగా కార్తీక మాసోత్సవాలను పురస్కరించుకుని శుద్ధ త్రయోదశి తిథి రోజున శనివారం ఉదయం శ్రీభుజంగేశ్వర ఆలయంలో హోటల్ రాజు విలాస్ యజమాని గుంటుమడుగు వెంకటరామరాజు అద్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తిశ్రద్దలతో శివాలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించి మానవత్వాన్ని చాటుకున్నారు. అన్నదాన కార్యక్రమంలో వెంకటరామరాజు కుటుంబ సభ్యులు,హోటల్ స్టాప్ తదితరులు పాల్గొని విలువైన సేవలు అందించారు. అనంతరం రాఘవరాజుపురం రాచపల్లిలో రాములగుడి ఎదురుగా ఉన్న గుంటుమడుగు వెంకటరామరాజు నివాస స్థలంలో శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి నూతన ఆలయంలో చిత్రపటం ప్రతిష్ఠా మహోత్సవం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్రప్రదేశ్కు సెంట్రల్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ నుండి క్రెష్ ప్రోగ్రాం పెండింగ్ నిధులను 3.66 కోట్లు మంజూరు చేయాలని సోషల్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ పులి సునీల్ కుమార్ శనివారం కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి కోరారు. అందుకు అయన సానుకూలంగా స్పందించి నిధులు మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ వచ్చి సంబంధిత అధికారులను కలవాలని నిధులు విడుదలకు తగిన ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి పాల్గొన్నారు.

దాడిలో గాయపడిన బాలికకు న్యాయం చేయాలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అనంతపురంలో ఏపీపీ కుటుంబ దాడిలో గాయపడిన మైనారిటీ బాలికను ఎట్టకేలకే అధికార పార్టీ మైనార్టీ నాయకులు ఏపీ హజ్ కమిటీ చైర్మన్ గౌసుల్ ఆజం రాష్ట్ర మైనారిటీ వర్గాల ప్రభుత్వ సలహాదారులు హబీబుల్లాలతో పాటు పలువురు మైనార్టీ నాయకులు స్థానిక శాసనసభ్యులు అనంత వెంకట్రామిరెడ్డి పరామర్శించి బాధిత కుటుంబానికి మనో ధైర్యం కలిగించటం అభినందనీయం అని ప్రముఖ సంఘ సేవకులు ముస్లిం ఐక్య వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ అన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయంతో పాటు అన్ని విధాల ఆదుకొని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కులమతాలకు అతీతంగా, రాజకీయాలకుతీతంగా, స్పందించి సదరు ఘటనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ప్రజా సంఘాల,రాజకీయ పార్టీల నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

నేడు రామాపురంలో కోటిమహాదీపోత్సవం

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రంలో నేడు కోటి మహాదీపోత్సవం కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పుణ్యభూమి సభ్యులు శనివారం ఓ ప్రకటన తెలియజేస్తూ కార్తీక మాసం పౌర్ణమి సందర్భంగా కోటిమహాదీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హరి హర దేవతామూర్తులకు నిత్య కళ్యాణం ఆలయంలో ఆకృతిక నక్షత్ర పౌర్ణమి సమయంలో కోటిమహా దీపోత్సవంపూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆలయ మాడవీధుల్లో శ్రీ వల్లి దేవసేన సమిత సుబ్రమణ్య స్వామి దేవత మూర్తులు ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారు తెలిపారు. కావున భక్తులు పూజా కార్యక్రమాలలో విజయవంతం చేయాలని కోరారు.

లింగ బేధంపై ర్యాలీ

విశాలాంధ్ర - వల్లూరు : సమాజంలో లింగ బేధం ఉండకూడదని జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా వల్లూరులో మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. శనివారం వల్లూరులో మండల సమైక్య నందు మహిళా సభ్యులతో ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సమావేశంలో బాల్యవివాహాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేసిన, వివాహాలకు హాజరైన చట్టరీత్యా నేరమన్నారు. ఎక్కడైనా మహిళలపై హింస జరుగుతూ ఉంటే మహిళా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో జయశ్రీ, ఈ ఓ ఆర్ డి ప్రసాద్, మండల సమైక్య సిబ్బంది మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని స్థానిక కేఓఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ప్రముఖ భారతి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.లావణ్య తెలిపారు. ఇందులో సుమారు 200 మంది కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థులకు కంటి సమస్యలపైన పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివతేజ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకుని దృష్టిలోపం ఉన్నవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతి కంటి హాస్పిటల్ డాక్టర్ శివ తేజ రెడ్డి మరియు వారి సిబ్బంది, కాలేజ్ ప్రిన్సిపల్ జి లావణ్య, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, విభాగ అధిపతులు రెడ్డి ప్రసన్న, రెడ్డి మురళి, మధుసూదన్ రావు, చంద్రకళ, రమేష్ బాబు, బోధన బోధనేతర మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమాచార్యలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజంపేట నందు రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరిచిన దినాన్ని పురస్కరించుకొని రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల టచ్ స్టోన్ విభాగం వారు విద్యార్థినీ విద్యార్థులకు రాజ్యాంగం మానవహక్కులను ఎలా రక్షిస్తుంది అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి ఏ మేఘనా, సివిఈ ద్వితీయ సంవత్సరం, ద్వితీయ బహుమతి ఆర్ శ్రావ్య, సివిఈ ద్వితీయ సంవత్సరం, తృతీయ బహుమతి పి సానియా, సివిఈ మొదటి సంవత్సరం గెలుపొందారు. కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను ప్రతి పౌరుడు తెలుసుకొని దేశంపట్ల బాధ్యతాయుతంగా నడుచుకొని పురోగాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం డీన్ అకడమిక్స్ డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు తదితరులు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్అండ్ఎస్ హెచ్ఓడీ డాక్టర్ బి బాలనాగేంద్ర ప్రసాద్, టచ్ స్టోన్ ఇన్ చార్జ్ పి విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూపీఎస్సీలో ఆల్ ఇండియా 31వ ర్యాంకు

విశాలాంధ్ర-రామాపురం : ఇటీవల వెలువడిన యూపీఎస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఎగ్జామ్ లో వచ్చిన ఫలితాల్లో మేరువ అనిల్ కుమార్ రెడ్డి ఆలిండియా 31 వ ర్యాంకు సాధించారు. మండలంలోని చిట్లూరు గ్రామం రాఘవ రెడ్డి గారి పల్లెకు చెందిన అయోధ్య పురం వెంకటరామిరెడ్డి మనవడు మేరువ అనిల్ కుమార్ రెడ్డి వరంగల్ ఎన్.ఐ.టి. కళాశాలలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. బెంగళూరు కళాశాలలో ఎంటెక్ పూర్తి చేశారు. అనంతరం యుపిఎస్సి నిర్వహించిన ఈ ఎస్ ఈ- 2023 పరీక్షల్లో ఆల్ ఇండియా 31 వ ర్యాంకు సాధించాడు. తండ్రి ఎమ్. ఎస్. వెంకటరెడ్డి రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్. తల్లి నిర్మల హౌస్ వైఫ్. అన్న సునీల్ కుమార్ రెడ్డి సివిల్స్ లో ర్యాంకు సాధించి ఇన్కమ్ టాక్స్ డిపార్ట్ మెంట్ లో డిప్యూటీ కమిషనర్ గా బెంగళూరు నందు పని చేస్తున్నారు.

హామీపత్రంతో 'టీడీపీ' చిత్తశుద్ధి

చేకూరనున్న లబ్ధిపై అవగాహన
సైనికుల్లా పనిచేస్తే విజయం ఖాయం
తెదేపా ఇన్‌చార్జి 'భూపేష్' ఉద్ఘాటన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ చీఫ్ నారా చంద్రబాబునాయుడు భవిష్యత్‌కు గ్యారెంటీలో భాగంగా మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు ఆరు హామీల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరనున్న లబ్ధి ఏపాటిదో ప్రజలకు సమర్థవంతంగా వివరించడం ద్వారా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన నియోజకవర్గ పరిధిలోని ఎర్రగుంట్ల, మైలవరం మండల కేంద్రాలలో పార్టీ కార్యకర్తల సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులకు అధిక ప్రాధాన్యత నిస్తూ చంద్రబాబు హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబందించిన ఓ హామీ పత్రం (బాండు) ఆయా కుటుంబాలకు ఇవ్వడం ద్వారా పార్టీ చిత్తశుద్ధి ప్రతిబింబించేలా చూడాలని ఆయన కోరారు. జనం మధ్యకు జనసేన కార్యకర్తలతో కలిసి వెళ్లాలని భూపేష్ శ్రేణులను ఆదేశించారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసినప్పుడే పార్టీకి విజయం సులభతరం అవుతుం దన్నారు. టీడీపీని గెలిపించడం ద్వారా రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో తమవంతు పాత్ర ఉండేలా ప్రతి ఒక్కరూ గట్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి మార్గమధ్యలో వెళుతుండగా స్థానిక పార్టీ కార్యాలయం వద్ద తన వాహన శ్రేణిని ఆపి కొద్దిసేపు భూపేష్‌తో మాట్లాడడం కనిపించింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి తో పాటు పట్టణానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక, రైతు మహాధర్నాను జయప్రదం చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఈ నెల 27, 28 తేదీలలో విజయ వాడలోకార్మిక, రైతు సంఘాల తో కేంద్ర ప్రభుత్వ విధానాలపై చేపడు తున్నమహాధర్నాను ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్ పిలుపునిచ్చారు. కడప జిల్లా పోరుమామిళ్లలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుక వచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నదన్నారు. మోదీ ప్రభుత్వం దేశములో ప్రైవేటీకరణ విధా నాలకు కొనసాగిస్తూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతూ దేశ కార్మిక వర్గాన్ని ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని వారిపై దేశద్రో హులు పేరుతో తప్పుడు కేసులు పెట్టి కార్మిక వర్గం పై దాడిచేస్తున్నార న్నారు. కేంద్ర ప్రభుత్వంపైదేశవ్యాప్తంగా ఈనెల 27, 28వ తేదీన జరిగే మహా ధర్నాను జయప్రదం చేయ వలసిందిగా కార్మిక సంఘం లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కేశవ, పీరయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బుగ్గయ్యా..నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదయ్యా:వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: టీడీపీ పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని వైసీపీ నాయకులు హెచ్చరించారు. స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం వైసీపీ విద్యార్థి విభాగ అధ్యక్షుడు జశ్వంత్‌రెడ్డి, మహేంద్ర, అర్జున్‌రెడ్డి, స్వర్ణకారుల సంఘం ఉపాధ్యక్షుడు కిరణ్‌లు విలేకరులతో మాట్లాడుతూ పులివెందులలో అభివృద్ధి అందరికీ కళ్లకుగట్టినట్లు కనిపిస్తుంటే మీకు కనిపించదా అన్నారు. బీటెక్ రవిని అక్రమ అరెస్టులు ఎవరు చేయలేదని పోలీసులపై దాడి చేసిన అరెస్టు చేయడం జరిగిందన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. అభివృద్ధి విషయంలో పులివెందులలో మెడికల్ కాలేజ్ ,శిల్పారామం, ఆర్టికల్చర్ అగ్రికల్చర్ కళాశాలలు , స్వామి నారాయణ విద్యాపీఠం, ఆదిత్య బిర్లా రింగ్ రోడ్ లో మినీ సెక్రటేరియట్ ,ఇందిరమ్మ రాణి తోపు ఇలా చెప్పుకుంటూ పోతే పులివెందులలో జరిగిన అభివృద్ధి పనులు చూసేందుకే ఒకరోజు పైన సమయం పడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఉనికి కాపాడుకునేందుకే టిడిపి నాయకులు వైకాపా వారిపై లేనిపోని ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. పులివెందులలో టీడీపీ గెలిచే సత్తా ఉందా అంటూ వారు ప్రశ్నించారు. జరగబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి నియోజకవర్గ ప్రజలు ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఎలా ప్రజలు గెలిపిస్తారు అని వారు ప్రశ్నించారు. సీఎం జగన్ పైన అనవసరమైన ఆరోపణలు చేస్తే ఊరుకుండే ప్రసక్తే లేదన్నారు. టిడిపి పరిశీలకుడు బుగ్గయ్య చౌదరి మతిస్థిమితం లేక మాట్లాడుతున్నారు అని అర్థమవుతుందన్నారు.

పోలింగ్ బూత్ వారితో సమావేశం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పోలింగ్ బూతులు వారిగా బీఎల్ఓలతో సమావేశాన్ని నియోజికవర్గ ఎన్నికల అధికారి కౌసరబాను తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. బీఎల్ఓలు ఇంటి దగ్గరకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించాలని, డబుల్ ఎంట్రీ ఫోటోస్ ఉన్న వారికి ఆధార్‌కార్డు ద్వారా నమోదు చేసుకోవాలని వారికి ఫోటోను కూడ తీసుకోవాలన్నారు. ఓట్లు లేకుండా చూడాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ఉత్తర్వులమేరకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పరిష్కరణ వేగవంతం చేయాలని, 18సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కును వినియోగించు కోవాల్నారు. ఇప్పటికే డబుల్ ఎంట్రీ ఓటర్లన గుర్తించి ఒక బూతుల ఓటు మరొక బూతులు ఉండకుండా చూడాలని, అధికారుల ఉత్తర్వుల మేరకు పరిశీలన చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: ఈనెల 27, 28వ తేదిన విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల ప్రధానకార్యదర్శి పి. వెంకటరమణలు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు సీపీఐ, ఏఐటీయూసీ, రైతుసంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసిస్తూ బుక్‌లెట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గతంలో నిరసన చేపట్టడం జరిగిందని, అదేవిధంగా విజయవాడలో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహదూర్‌షా వల్లి, సలీం, జోసఫ్, రామునాయక్, భాస్కర్, ప్రమీళ, ప్రభావతి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల సేవాసమితీ రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్‌హుస్సేన్ ఆధ్వర్యంలో (జిమ్ ఇకో సర్వీసెస్) యాజమాన్యం జి.లక్ష్మిపావని కూతురు ఆరోహి పుట్టినరోజు సందర్భంగా అనాధ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి వృద్ధులకు, రోడ్లమీద ఉన్న వృద్ధులకు 50మందికి పంపిణీ చేశారు. దుప్పట్లు పంపిణీ చేసిన జి.ఆరోహి కుటుంబానికి దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, మరెన్నో ఇలాంటి పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, దివ్యాంగులు, వృద్ధుల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాష, అల్తాఫ్, దివ్యాంగుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్యాంగ హక్కులపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని వెలుగురోళ్లపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి రేపటి రాజ్యాంగం దినోత్సవాన్ని పురస్కరించుకొని మాక్‌అసెంబ్లీ, పార్లమెంట్ ఎలక్షన్స్‌పై విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ అవగాహన కల్పించారు. విద్యార్థుల చేతులమీదుగా ఎన్నికల బ్యాలెట్ పేపర్‌ను గుర్తులతో కూడిన పేపర్ గురించి అవగాహన ఎన్నికల అధికారుల విధులపై ఎన్నికల ఫలితాలు బాక్సులు వారి చేత వేయించి రాజ్యాంగహక్కులపై అవగాహన కల్పించారు. గ్రామాలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేవిధంగా విద్యార్థులుగా మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హరినాధ్, రవి, కిషోర్, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

బాబుతోనే 'భవిష్యత్‌కు గ్యారెంటీ :పుత్తా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని హామీల అమలు ద్వారానే రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు భరోసా లభిస్తుందని కమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా బాధ్యులు పుత్తా నరసింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని వీరపునాయునిపల్లె మండలం వెంకటాపురం గ్రామంలో ఆయన బాబుతో నేను భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తా పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే చేకూరే ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే తాను ఎమ్మెల్యే హోదాలో ఆరు మాసాల వ్యవధిలో వెంకటాపురం గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మండల అభ్యున్నతికై మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన మహాశక్తి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం వంటి పథకాల ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయని గుర్తుచేశారు. అంతకుముందు బాణాసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలతో పూలవర్షం కురిపిస్తూ పార్టీ శ్రేణులు నాయకులకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని జెసిఎస్ కన్వీనరు పార్నపల్లె కిశోర్ వెల్లడించారు. పట్టణ పరిధిలోని బాకరాపురం సచివాలయ పరిధిలో శనివారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కిశోర్ మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. ప్రతి కుటుంబానికి వైసీపీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. జగన్‌ను ముఖ్యమంత్రిగా మరోసారి చూడాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా నాటుకుపోయిందన్నారు. వైసీపీ మేనిఫెస్టో రూపొందించిన అన్ని అంశాలు పూర్తిస్థాయిలో నెరవేరాయన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు కిశోర్ వెల్లడించారు. కార్యక్రమంలో కౌన్సిలరు రాజశేఖర్, సచివాలయ కన్వీనరు నజీన, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : యోగి వేమన యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో గత రెండు రోజులుగా జరుగుతున్న ఇంటర్ కాలేజ్ యేట్ స్పోర్ట్స్ మీట్లో పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బియస్సీ విద్యార్థిని ఎ. రేవతి ట్రిపుల్ జంప్ విభాగంలో ప్రథమ బహుమతి మరియు 400 మీటర్స్ పరుగు పందెం విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి సత్తా చాటింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేష్ వైస్ ప్రిన్సిపల్ ప్రకాష్ రావు, ఫిజికల్ డైరెక్టర్ నరసింహా రెడ్డి మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది రేవతిని అభినందించారు.

రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం సమావేశంలో పాల్గొన్న యనమల సుధాకర్

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : తిరుపతి పట్టణములో రాష్ట్ర సర్పంచుల సంఘం మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ యనమల సుధాకర్ ప్రసంగించారు. డిసెంబర్ నెల 15వ తేది రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు కడప సర్పంచుల మీటింగ్ కు ముఖ్య అతిథిగా వస్తున్న శుభసందర్భముగా జయప్రదం చేస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమములో పంచాయతీ రాజ్ ఛాంబర్ జాతీయ అధ్యక్షులు వైవీబీ రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక అమీర్ పీర్ దర్గా

ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజద్‌బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప- అమీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్ బి అంజద్ భాష అన్నారు. స్థానిక నకాష్ ప్రాంతంలోని అమీర్ పీర్ దర్గా లో ఉర్సు మహోత్సవాల సూచికంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజద్ భాష, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ చేతుల మీదుగా బెలూన్ ఎగురవేత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజద్ భాష, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్‌లు తొలుత బెలూన్ ఎగురవేసి అమీర్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలపై మాట్లాడుతూ అమీన్ పీర్ దర్గా ఉరుసును జిల్లాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా, ఘనంగా నిర్వహించడం జరుగుతోందని, జిల్లా పండుగ అని అన్నారు. ఈ ఉర్సు మహోత్సవాలకు ఈ రాష్ట్ర ప్రజలే కాకుండా కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల ప్రజలే ఇతర ప్రాంతాల నుండి కూడా వేలాది మంది భక్తులు ఈ ఉసు మహోత్సవాలలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఇందుకు జిల్లా యంత్రాంగం కూడా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రభుత్వ పరంగా కూడా జిల్లా కలెక్టర్ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ ఉత్సవాలకు వచ్చే ప్రతి భక్తుని కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఉర్సు మహోత్సవాలకు సంబంధించి ఒక బృందాన్ని ఉర్సు మహోత్సవాలు విజయవంతం కావడానికి నియమించడం జరిగిందని జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, అక్బర్, చాక్లెట్ గౌస్, జహ్రుల్లా, ఇతర నాయకులు కరముల, జైద్, దర్గా మేనేజర్ మహమ్మద్ ఖాన్, సహదారుడు కుతుబద్దీన్, ముజావార్ అమీర్ బాషా, మాట పెద్దలు, దర్గా సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్త మాధవరంలో శనివారం ముందస్తు భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26న ఇండియా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటోందన్నారు. దీన్నే సంవిధాన్ దివస్ అని కూడా అంటారు. ఇదే రోజును జాతీయ చట్ట దినోత్సవంగా కూడా జరుపుకుంటారన్నారు. 1949 నవంబర్ 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుందన్నారు. అంటే భారత రాజ్యాంగ అసెంబ్లీ రాజ్యాంగాన్ని స్వీకరించింది. ఆ తర్వాత 1950 జనవరి 26 నుంచి భారత్‌లో రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు. ఐతే ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవం, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని మాత్రమే దేశ ప్రజలు ఎక్కువగా జరుపుకుంటున్నారు. ఈ రాజ్యాంగ దినోత్సవం కొత్తది కావడంతో దీనికి అంతగా ప్రాచుర్యం కలగలేదన్నారు. 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2015 అక్టోబర్ 11న ముంబైలో సమానత్వ జ్ఞాపిక దగ్గర డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పునాది రాయి వేస్తూ ఈ ప్రకటన చేశారన్నారు. 2021లో అంబేద్కర్ 131వ జయంతి జరిగింది. భారత రాజ్యాంగ ప్రతిని రూపొందించిన రాజ్యాంగ కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడిగా వ్యవహరించారు. రాజ్యాంగ రూపకల్పనలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు.ఇది వరకు నవంబర్ 26న లా డే గా జరుపుకునేవారు. నవంబర్ 26న రాజ్యాంగం ప్రాధాన్యం, అంబేద్కర్ ఆశయాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రతి ఒక విద్యార్థి భారత రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

14 ఏళ్ల సీఎంగా ఉండి రాష్ట్రానికి చంద్రబాబు ఏం చేశారు

విశాలాంధ్ర-అట్లూరు : 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని వైఎస్ఆర్సిపి నాయకులు కొల్లు వెంకటసుబ్బారెడ్డి, అట్లూరు ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. శనివారం అట్లూరు ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రశ్నించడం సరికాదు అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకే నేరుగా చేరుతున్నాయన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులు వివరాలు తమకు తెలియజేస్తే వారికి కూడా సంక్షేమ పథకాలు అదే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నగదు బదిలీ కార్యక్రమం లోఎక్కడ అవినీతి జరగకుండా నగదును వారి వారి ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా జమ చేస్తుందన్నారు. సచివాలయాలు ఆర్‌బి కే సెంటర్లు, రహదారులు,ఆరోగ్య కేంద్రాల నిర్మాణంతో అభివృద్ధిని అందలమెక్కించారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన గణాంకాలే ఇందుకు నిదర్శనం అన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఇంత ప్రగతి సాధించింది కాబట్టి ప్రజలు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024లో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారన్నారు. దీన్ని జీవించుకోలేని తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అగ్రహారం నరసారెడ్డి సింగన ఓబుల్ రెడ్డి, పొతపి నరసింహ, పొతపి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్దలింగేశ్వరుడికి కార్తీక శోభ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం కనంపల్లి సమీపంలో నామాల గుండు వద్ద వెలసిన సిద్దలింగేశ్వరస్వామికి కార్తీక శోభ సంతరించుకోనుంది. ఈ మాసోత్సవాలకు సంబంధించి భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ధర్మకర్త పాలెం లక్ష్మినారాయణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ శివకేశవులకు అబేదం పాటించే మాసమే కార్తీకమాసం అన్నారు. ఈ మాసంలో అర్చనలు, అభిషేకాలు, స్నానాలు వంటి పుణ్యకార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటాయన్నారు. శివాలయాలు, విష్ణు దేవలాయాలు భక్తులతో కిటకిటలాడుతాయన్నారు. మూడు సోమవారాలు అన్నదాన కార్యక్రమాలు, భజనలు, పురాణ, హరికథ కాలక్షేపాలు ఉంటాయన్నారు. 27వ తేదీ అలాగే వచ్చేనెల4, 11వ తేదీలల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 11వ తేదీ చివరి సోమవారం పురాణ కాలక్షేపం ఉంటుందన్నారు. భక్తాదులు ఆ ఉత్సవాలకు విశేష సంఖ్యలో పాల్గొని భవాని సమేత సిద్దలింగేశ్వరస్వామి అనుగ్రహానికి పాత్రులవ్వాలని ఆయన కోరారు.

చంద్రబాబు అంటే అభివృద్ధి అభివృధి అంటే చంద్రబాబు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బాబు షురుటి భవిష్యత్‌కు గ్యారంటీ 3 వ డివిజన్‌లో శ్రీరాం నగర్ కాలనీలో కడప నియోజకవర్గ ఇంచార్జి ఆర్ మాధవి రెడ్డి ఇంటి ఇంటికి తిరిగి పథకాలను వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం లోనే ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. 10 ఏళ్ళుగా ఎమ్మెల్యే అని గొప్పలు చెప్పుకుంటున్నారు. కడప ఎమ్మెల్యే ఎవరో ప్రజలు తెలియదు అంటున్నారని తిరిగితే ప్రజల సమస్యలు తెలుస్తాయని రోడ్లు, డ్రైనేజీ, లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులలో ఉన్నారన్నారు. చంద్రబాబు సిఎం కావాలని ప్రజలు చూస్తున్నారని ప్రజలు జగన్ ప్రభుత్వానికి ఇంటికి పంపే సమయం త్వరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమం కృష్ణ రెడ్డి,వికాస్ హరి, రామకృష్ణ, శ్రీను, సుబ్బయ్య, భాస్కర్, రమణ రెడ్డి, శివ రెడ్డి, సుబ్బారాయుడు, ప్రసాద్, అబుజార్, టిడిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- అదనపు జూనియర్ సివిల్ జడ్జిమిస్ ఎన్. గాయత్రి

విశాలాంధ్ర-పీలేరు:రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి మిస్ ఎన్. గాయత్రి పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాలలో ముఖ్య అతిథిగా ఎన్. గాయత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జడ్జి మాటలాడుతు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ శుభ సందర్భంగా కాన్స్టిట్యూషన్ డే 26 న రాజ్యాంగం దినంగా ప్రతి ఒక్కరూ, ప్రతి పౌరుడు జరుపుకోవాలని రాజ్యాంగం లేనిది భారత ప్రజల మనుగడే లేదని తెలిపారు.సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యవాదం, ప్రతి మానవునికి కొన్ని నియమాలు నిబంధనలు ఉంటాయని అవి ప్రతి ఒక్కరూ పాటించాలని, భారత రాజ్యాంగం అతిపెద్ద రాజ్యాంగంగా అవతరించిందని, దానికి ముఖ్యమైన నాయకులలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ, ఇతర నాయకులు రాజ్యాంగం రచించారని అన్నారు.విద్యార్థులు బాగా చదివి గొప్ప నాయకులుగా ఎదగాలని, మన భారత దేశాన్ని గర్వించే విధంగా ఉండాలని తెలియజేశారు. అలాగే 26.న వరకట్నం వ్యతిరేక దినోత్సవం కూడా జరుపుకుంటారని అలాగే వరకట్నం ఇవ్వడం మరియు తీసుకోవడం తప్పని బాలికలు బాగా చదివి ప్రయోజకులు అయితే చదువుతో ఈ వరకట్నం కొంతవరకు నిషేధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంజయ్ గాంధీ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. కాన్స్టిట్యూషన్ డే సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్, బహుమతులను అందజేశారు.

ఓటు హక్కు మన బాధ్యత

విశాలాంధ్ర-పీలేరు :ఓటు హక్కు మన బాధ్యతని మండల ప్రెసిడెంట్ మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా పీలేరులో డిగ్రీ విద్యార్థులతోచిట్ చాట్ లో భాగంగా ఓటు కు ఉన్న విలువను వివరించి ఆ ఓటు హక్కును ప్రతివక్కరు తప్పని సరిగా వినియోగించుకోవాలని తెలుపడం జరిగిందని తెలిపారు.18 సంవత్సరాలు దాటినా ప్రతి ఒక్కరు వోట్ నమోదు చేసుకోవాలని ఆ రకంగా ప్రతి కళాశాల తిరిగి కొత్త ఓటుఎలానమదుచేసుకోవాలో అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తామని తెలపడంజరిగింది.ఈ కార్యక్రమానికి మండల ప్రెసిడెంట్ మోహన్, సీనియర్ నాయకులూ రెడ్డెప్ప. మండల్ ప్రధాన కార్యదర్శి పవన్, కె వి పల్లి. ప్రెసిడెంట్ మహేష్, కలకడ అస్లాం, పీలేరు యూత్ లీడర్ హుసాన్, కిశోరెలు పాల్గొన్నారు.

పీలేరులో జెండర్ బేస్డ్ వైలెన్స్

విశాలాంధ్ర-పీలేరు: జెండర్ బేస్డ్ వైలెన్స్ కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి అవగాహన మరియు ప్రచార ఉద్యమంలో భాగంగా పీలేరు మండలంలోని మహిళా సంఘాలతో పాటు శిశు సంక్షేమ శాఖ, స్వయం సహాయ సంఘాల సంయుక్తంగా ర్యాలీ నిర్వహించామని ఏపీఎం లక్ష్మణరెడ్డితెలిపారు. మహిళలపై జరుగుతున్న హింస ,అత్యాచారాలు .లింగవివక్ష,ఇతర సామాజిక సమస్యలపై అవగాహన మహిళా విద్య, బాల్య వివాహాల నిరోధించడం, మహిళా ఆరోగ్యం, పోషణ కార్యక్రమాల గురించి మహిళలకు వివరించారు.ర్యాలీలో వివిధ స్లోగన్స్ నినాదాలు చేస్తూ జెండర్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఏపీఎంతోపాటు, సీసీలు, సంఘమిత్రాలు మరియు మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైస్సార్ బీమా తక్షణ సహాయం రూ.10 వేలు చేయూత

విశాలాంధ్ర-పీలేరు: కిడ్నీ సమస్యతో మృతి చెందిన లక్ష్మి దేవి కుటుంబికులకు వైస్సార్ బీమా తక్షణ సహాయం కిందపదివేలు రూపాయలని సర్పంచ్ రామకొండ రెడ్డి,మాజీ జడ్పీటీసీ జయరామ చంద్రయ్య (జయన్న)అందించారు. కెవి.పల్లి మండలం వగళ్ల పంచాయతీ బుర్రవాండ్లపల్లికి చెందిన బి.నాగమల్లయ్య భార్య బి లక్ష్మి దేవి వైస్సార్ బీమా తక్షణ సహాయం కింద ఆరోగ్య స్థితి(కిడ్నీ సమస్య) కారణంగా 25 న మృతి చెందిన విషయం తెలుసుకున్న సర్పంచ్,మాజీ జడ్పీటీసీ వైస్సార్ బీమా తక్షణ సహాయం కింద నామిని కి పంచాయతీ నాయకులు సమక్షంలో సర్పంచ్ రామకొండ రెడ్డి , మాజీ జడ్పీటీసీ జయరామ చంద్రయ్య ప్రభుత్వం తక్షణ సహాయం కింద 10000 అందజేశారు. ప్రభుత్వ పరంగా రావాల్సిన మిగతరాయితీ మృతి చెందిన కుటుంబికులకు అందజేస్తామని తెలిపారు.

సారా ఊట ధ్వంసం

విశాలాంధ్ర-వాల్మీకిపురం :వాల్మీకిపురం మండలం గండబోయిన పల్లె పంచాయతీ పరిధిలోని మేకల వారి పల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో శనివారం వాల్మీకిపురం ఎస్సైలు నాగేశ్వరరావు, కృష్ణమూర్తిలు తమ పోలీస్ సిబ్బందితో కలిసి నాకాబంది నిర్వహించి అక్రమ నాటు సారా ఊట సుమారు 500 లీటర్ల నిల్వ ఉంచిన డ్రమ్ములను ధ్వంసం చేశారు.

అందరి ఆశీస్సులతో జనసేన, టిడిపి ప్రభుత్వం ఏర్పడాలి

- జనసేన పార్టీ గంగారపు రామదాస్ చౌదరి

- చైతన్య సర్వీసెస్ సొసైటీలో జనసేన ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-మదనపల్లి:అందరి ఆశీస్సులతో జనసేన, టిడిపి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు కావాలని, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మైత్రి బంధం చిరకాలం నిలవాలని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి ఆకాంక్షించారు. శనివారం మదనపల్లె దేవత నగర్ చైతన్య సర్వీసెస్ సొసైటీ నందు అనాధ బాలలకు, వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కలగాలని, టిడిపి జనసేన మైత్రి బంధం చిరకాలం కొనసాగాలని ఆకాంక్షిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వివరించారు. చిన్నారులు భవిష్యత్తు కోసం జనసేన, టిడిపి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మరిన్ని ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, దామోదర్, జనసేన పార్టీ నాయకులు జనార్ధన్, నరేష్, జాఫర్, కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు గోపీనాథ్ పై కఠిన చర్యలు తీసుకోవాలి

లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలి

ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు డిమాండ్

విశాలాంధ్ర-మదనపల్లి :స్థానిక మదనపల్లి పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీహెచ్ఎస్ 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిపై అక్కడే విధులు నిర్వహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు గోపీనాథ్ అనే వ్యక్తి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు గురిచేసిన అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి. ఈ సందర్భంగా బీటీ కళాశాల లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ గోపీనాథ్ అనే ఉపాధ్యాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్నారు ఈ క్రమంలోనే అక్కడే చదువుతున్నటువంటి విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని అన్నారు. అదేవిధంగా గతంలో కూడా ఇతను పనిచేసినటువంటి కలికిరి మండలం కలకడలో ఇదే తరహాలో అక్కడ చదువుతున్నటువంటి విద్యార్థిని కూడా లైంగిక వేధింపులకు పాల్పడి ఆ క్రమంలోనే సస్పెండ్ కూడా అయ్యారు అని అన్నారు. అయినా కూడా ఇతనికి ఏ మాత్రం బుద్ధి రాలేదని ఇలాంటి వారి వల్ల ఎంతోమంది విద్యార్థులు లైంగిక వేధింపులకు గురై బయటికి చెప్పుకోలేక ఆత్మహత్యాయత్నా స్థానాలు పాల్పడుతున్నారు అని వాపోయారు. కాబట్టి ఇలాంటి వారి పైన వెంటనే దిశ చట్టం కింద ఫోక్స కేసు నమోదు చేసి వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేశారు. అలా చేయకపోతే విద్యార్థులను కలుపుకొని అతనిపై చర్యలు తీసుకునే అంతవరకు పోరాడుతామని ఈ సందర్భంగా ఉన్నత అధికారులకు ను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు వినయ్, సహాయ కార్యదర్శి కమలాకర్ నాయకులు వాసు ,పృథ్వి ,మౌలా ,శ్రీపతి, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

సచివాలయ ఏఎన్ఎమ్స్ సదస్సును విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రామసముద్రం:ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎమ్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 3న విజయవాడ ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ అన్నమయ్యజిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, గ్రామ వార్డు సచివాలయ ఏఎన్ఎమ్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి కోరారు. శనివారం రామసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సదస్సు కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎమ్స్ కు ఆన్ లైన్ యాపులు తగ్గించి పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ యాపులు కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సక్రమంగా పనిచేయడం లేదన్నారు.రోజుకు మూడు సార్లు సచివాలయం వద్ద బయోమెట్రిక్ వేయడం చాలా ఇబ్బంది గా ఉందని ఎక్కడో ఫీల్డ్ వర్క్ లో ఉన్నప్పుడు దాదాపు 7,8, కిలోమీటర్లు వచ్చి బయోమెట్రిక్ వేయాలంటే ఏఎన్ఎమ్స్ ఇబ్బంది గా ఉందని ఈ విషయం ప్రభుత్వం అధికారులు గమనించి సచివాలయ ఏఎన్ఎమ్స్ కు బయోమెట్రిక్ విధానం మినహాయింపు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో దీపా, సుగుణమ్మ,నసీం తాజ్, మాధవి, సుకన్య, శ్రీవాణి, జయమ్మ,నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-కలికిరి:కలికిరి జడ్పీహెచ్ఎస్ ఇందిరమ్మ కాలనీ కస్టర్ ప్రధానోపాధ్యాయుడు బి. సంపత్ కుమార్, యం పి పి యస్, టీ. సంద్రావారి పల్లి మరియు ఇందిరమ్మ కాలనీ ఎలిమెంటరీ స్కూల్ విజిట్ చేశారు. సంబంధించిన గల ఉపాధ్యాయులకు పలు సూచనలు పిల్లలకు చదువు గురించి టెస్ట్ బుక్, వర్క్ బుక్ కరెక్షన్ గురించి లెసన్ ప్లాన్ గురించి చర్చించారు.. ఈ కార్యక్రమంలో సిఆర్పి రియాజ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదనపల్లిలో వీఆర్‌కు సీఐలు, ఎస్ఐలు

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లిలో సిఐలు ఈఎస్ఐ లను విఆర్ కు పంపుతూ జిల్లా ఎస్పీ కృష్ణారావు శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఒకటవ పట్టణ సిఐ మహబూబ్ బాషా, ఎస్సై హరిహరప్రసాద్, అలాగే రెండవ పట్టణ సిఐ గతంలోనే విఆర్ కు వెళ్ళగా అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ హేమాద్రిని విఆర్ కు పంపించారు. మదనపల్లె తాలూకా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిఐ సత్యనారాయణను విఆర్ కు పంపగా కొత్తగా వచ్చిన సీఐ వెంకటేశ్వర్ల ను వచ్చిన రోజే ఓ నేతకు ఇష్టం లేదని అదే రోజే వెనక్కి పంపేసారని తెలిసింది. అదే పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న ఎస్సై వెంకటేష్ ను విఆర్ కు పంపడంతో పట్టణంలోని అన్ని పోలీస్ స్టేషన్లు సీఐ లు, ఎస్ఐ లు లేక బోసిపోతున్నాయి. ఫిర్యాదులతో వెళితే పట్టించుకునే వారు లేక వెల వెల బోతున్నాయి. మదనపల్లిలో పనిచేయాలంటే ఇక్కడ నాయకులకు నచ్చిన వాళ్లే పని చేయాల్సి ఉంటుందని వినికిడి ఉంది. దీంతో ఇక్కడికి పోస్టింగ్ వేసుకుని రావడానికి కూడా పోలీసులు సాహసించడం లేదు. ఖాళీ అయిన స్థానాలలో కొత్తగా సీఐఎస్ఐ లను ఎస్పీ వెంటనే నియమిస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

ముస్లిం మైనార్టీలకు అన్ని విధాల అండ టీడీపీ

విశాలాంధ్ర-మదనపల్లె : ముస్లిం మైనారిటీలకు అన్ని విధాలుగా అండగా ఉన్నది తెలుగుదేశం పార్టీ నేని శని వారం స్థానిక ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో జరిగిన ఉమ్మడి చిత్తూరు జిల్లాల ముస్లిం మైనార్టీల సదస్సులో మదనపల్లి మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కోసం ప్రతి ఒక్క ముస్లిం మైనారిటీ నాయకులు కార్యకర్త కృషి చేయాలని నాయకులు అన్నారు.మదనపల్లి మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాష అధ్యక్షత తన సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ,టిడిపి రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎస్.ఏ మస్తాన్ ,మాజీ సర్పంచ్ పటాన్ ఖాదర్ ఖాన్, దొరస్వామి నాయుడు ,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ,రాజంపేట పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాల ముస్లిం మైనార్టీ నాయకులు మౌలానా ముస్తాక్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు అలీముల్లా, అమీన్ బాబు నరసింహ యాదవ్ ఎస్ ఎం రఫీ , మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లాల ముస్లిం మైనార్టీ నాయకులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ పథకాలపై వాడవాడలా ప్రచారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని పథకాలపై ఎర్రగుంట్ల పురపాలికలో వాడవాడలా విస్తృతంగా ఆ పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహిస్తున్నారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి సలహాలు, సూచనల మేరకు బూత్ ఇన్‌ఛార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. పార్టీ ప్రచురించిన పథకాల కరపత్రాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం పట్టణ పరిధిలోని వేంపల్లె రోడ్డు, రామాంజనేయపురం, వినాయకనగర్ ప్రాంతాలతో పాటు పలు వీధులలో ఈ కార్యక్రమం కొనసాగింది.

మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్‌కి అభినందనలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఆర్టీసీ బస్టాండ్ ఇన్ గేటు మరియు అవుట్ గేటులను తిరిగి పాత పద్ధతిలో కొనసాగించడానికి మైదుకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ ఒప్పుకున్నారు. అయితే అన్ని డిపోలకు సర్క్యులర్లను పంపి డిసెంబర్ నెల ఒకటో తారీకు నుండి పునరుద్ధరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా కార్యదర్శి పి. శ్రీరాములు, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఏ.వి. శివరామ్ లు మాట్లాడుతూ పాదాచారులకు మరియు ఆర్టీసీ సిబ్బందికి ఇబ్బంది కలగకుండా స్పందించిన డిపో మేనేజర్ వారికి అభినందనలు తెలియజేస్తూ డిపో మేనేజర్ తెలిపిన విధంగా డిసెంబర్ నెల ఒకటో తారీకు నుండి పునరుద్ధరించలేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఓటర్ల జాబితాలో మార్పులపై అధికారులతో సమావేశం

విశాలాంధ్ర -కమలాపురం : స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణంలోనిప్రజా పరిషత్ సభా భవనంలో శనివారం ఎన్నికల బూత్‌ల నిర్వాహణ, ఓటర్ జాబితాపై మార్పులు చేర్పులకు సంబంధిత మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి పరిరక్షణలో. సమావేశాన్ని ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలు చేర్పులు మార్పులతో పాటు ఏవైనా ఓటర్ల సమస్యలు ఉన్నాయా అనే అంశంపై సమావేశం నిర్వహించారు చేర్పుల మార్పులపై సంబంధిత సూచనలను ఆయన అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తహసిల్దార్లు ఎన్నికల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమిటో: వైసిపి

విశాలాంధ్ర-పులివెందుల: ఆంధ్రప్రదేశ్ కు మాజీ సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు రసూల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఇంటింటికి రేషన్, పెన్షన్, ప్రజా వైద్యం తదితర ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాగే రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అన్ని విధాల జగన్ అండగా నిలిచారన్నారు. వైయస్సార్ పెన్షన్, చేయూత, ఆసరా, అమ్మ ఒడి తదితర సంక్షేమ పథకాలు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందాయన్నారు. ముఖ్యమంత్రి జగన్ పదేపదే చెబుతున్న వై నాట్ 175 నినాదానికి సంక్షేమ పథకాలే విజయాన్ని అందిస్తాయన్నారు. తెలుగుదేశం హయాంలో పల్లె రఘునాథ్ రెడ్డికి మైనార్టీ మంత్రిత్వ శాఖ అప్పజెప్పి మైనార్టీలను కించపరిచారన్నారు. రాగల సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటమి తప్పదు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా కనిపిస్తోందన్నారు. జగన్ సంక్షేమం ముందు చంద్రబాబు పథకాలు దిగదుడుపే అన్నారు. కావున ప్రజాహితం కోరే జగన్ మళ్లీ ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుతున్నారు మాట అక్షర సత్యం అన్నారు.

తప్పుడు ఫిర్యాదు చేసిన వారిమీద ఎందుకు కేసు నమోదు చేయరు

అజయ్ కల్లం రెడ్డి మీద చర్యలు ఎందుకు తీసుకోరు.!
టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

విశాలాంధ్ర -రాజంపేట:మద్యం పాలసీలో భాగంగా ప్రివిలేజ్ ఫీజు రద్దు జీవో పై సంతకం చేసిన అజయ్ కల్లం రెడ్డి పై సిబిడి ఎందుకు కేసు నమోదు చేయలేదు.కళ్ళు తెరిచి కాగ్ నివేదిక చూస్తే మద్యం పాలసీలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయం కరెక్టా కాదా స్పష్టంగా తెలిసిపోతుందని, అది తెలుసుకోకుండా పరిపాలన చేతకాక అక్రమ కేసుల వైపే ఆలోచిస్తున్న జగన్ ప్రభుత్వానికి పిచ్చి పట్టిందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు ధ్వజ మెత్తారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ సిఐడి చంద్రబాబు హయాంలో మద్యం పాలసీలో అవినీతి జరిగిందని,ప్రివిలేజ్ ఫీజు రద్దు వల్ల ప్రభుత్వానికి 1299 కోట్లు నష్టం జరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ పాలకుల ద్వారా ఆయాచిత లబ్ధితో డిప్యుటేషన్ పై స్థాయికి మించి ఉద్యోగం పొందిన వాసుదేవ రెడ్డి కి చంద్రబాబు, కొల్లు రవీంద్ర పై కేసు నమోదుకు ఫిర్యాదు చేసే స్థాయి ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు మంత్రివర్గ నిర్ణయం మేరకు మద్యం పాలసీ తీసుకొచ్చారని,పాలసీలో తప్పు ఉంటే అక్రమాలు జరిగి ఉంటే జీవో జారీ చేసిన అధికారి,ప్రభుత్వ కార్యదర్శి అజయ్ కల్లం రెడ్డి పై ఏబిసిఐడి కి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. మొదట మద్యం పాలసీలో భాగంగా ప్రివిలైజ్డ్ ఫీజ్ నిర్ణయం పై కాగ్ పరిశీలన చేసి ఎందుకు రద్దు చేశారని ప్రశ్నించడం కరెక్టే అన్నారు.అందుకు ప్రభుత్వం సమాధానంగా మద్యం పాలసీలో లైసెన్స్ ఫీజు కంటే ఆరు రెట్లు అధికంగా అమ్మితే అదనంగాఎనిమిది శాతం పన్ను గా ప్రివిలైజ్డ్ ఫీజు కట్టాలని నిర్ణయం తీసుకున్నామని,అయితే ఆ 8 శాతం పన్ను కట్టలేక లైసెన్స్ దారులు తక్కువ మద్యం విక్రయించే దుకాణాల పేరుతో కొనడం చేశారని, అలాగే పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ ,కర్ణాటక నుంచి అక్రమ మద్యం తీసుకొచ్చే విషయాన్ని ప్రభుత్వం పసికట్టి ప్రభుత్వం ఆదాయం కోల్పోకుండా మద్యం పాలసీలో భాగంగా 8 శాతం ఫీజు రద్దు చేసినట్లు ప్రభుత్వం నివేదిక ఇచ్చిందన్నారు.ఈ మేరకు మద్యం పాలసీపై కాగ్ ఫైనల్ ముసాయిదాలో ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించిందని జగన్ రాజు గుర్తు చేశారు.అసలు ప్రివిలైజ్డ్ ఫీజు రద్దు వల్ల 1299 కోట్లు ఖజానాకు నష్టం వస్తే జి.ఓ జారీ చేసిన అజయ్ కలం రెడ్డి పై కేసు నమోదు చేసి వారి నుంచి ప్రభుత్వం నష్టపోయిన సొమ్మును వసూలు చేయాలని డిమాండ్ చేశారు.మద్యం పాలసీలో తప్పుడు ఫిర్యాదు చేసిన వారి పైన కేసు పెట్టకుండా,సంతకం చేసిన అజయ్ కల్లం రెడ్డి పైన చర్యలు తీసుకోకుండా నాటి ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిబిడి కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ,మంత్రి సంతకాలు చేయకుండానే బాధ్యులు ఎలా అవుతారని ప్రశ్నించారు.అందుకే తప్పుడు ఫిర్యాదు చేసిన వాజ్పేయి రెడ్డి పైనే ఏపిసిఐడి వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.పరిపాలన చేత కాని వైసిపి సర్కార్ అక్రమ కేసుల వైపు ఆలోచించి విలువైన సమయాన్ని వృధా చేస్తోందని జగన్ రాజు ఎద్దేవా చేశారు.ఇకనైనా ప్రజలకు మంచి పాలన అందించేందుకు సమయం వెచ్చించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో చవన వారి పల్ల సర్పంచ్ కోటయ్య నాయుడు,సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీటీసీ సురేష్ పాల్గొన్నారు.

బర్రెలక్క గెలవాలి

మండల టీడీపీ కార్యదర్శి సుంకేసుల చౌడయ్య

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలంగాణా రాష్ట్రంలోని నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బర్రెలక్క గెలవాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సుంకేసుల చౌడయ్య అన్నారు. శనివారం ఆయన ఒంటిమిట్ట మండలం నుండి తన అనుచరులతో కొల్లాపూర్ నియోజకవర్గానికి వెళ్లి బర్రెలక్కను కలిసి తన ఆర్థిక సాయంతో పాటు బర్రెలక్క గెలవాలని పెద్ద కొత్తపల్లె గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చౌడయ్య మాట్లాడుతూ బర్రెలక్క నామినేషన్ వేయడం శుభపరిణామమని పేదింటి వారు కూడా ఎమ్మెల్యేలు కావాలని బడుగు బలహీనవర్గాలు వారు కూడా స్వతంత్రంగా గెలిచే సామర్థ్యాలు ఉన్నాయని తెలియజేయాలని కొల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలందరికీ విజిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీడీపీ కూడా ఎప్పుడు బడుగు వర్గాలకు అందుబాటులో ఉండేదని ఎన్టీఆర్ ముఖ్య ఉద్దేశ్యం టీడీపీ స్థాపించింది బడుగు బలహీనవర్గాల కోసమేనని పేదలంటే టీడీపీకి అభిమానమని ఇలాంటి పార్టీ నేడు తెలంగాణకు తెలుగుతమ్ముళ్లు వెళ్లి ప్రచారం చేయడం ఆనందదాయకమని ఒంటిమిట్ట మండల ప్రజలు హర్షధ్వానాలతో పాటు చౌడయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బర్రెలక్క తమ్ముడిపై దాడులు జరిగాయని తెలిసిన చౌడయ్య ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలియడంతో చౌడయ్య ఎంతో బాధపడి బర్రెలక్కకు ఆర్థిక సాయం చేసి ప్రచారం చేయాలని నిర్ణయించుకొని ఒంటిమిట్ట నుండి శనివారం బయలుదేరి పెద్ద కొత్తపల్లె గ్రామంలో ఆమెను కలిసి ఆమెతో ఫోటో తీసుకొని ఈ విజయం సల్లేరుపై నడకేనన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం ఖాదర్‌బాష, సుబాన్‌భాష, ఖాదర్, అబ్దుల్ రహీం, పెంచలయ్య, రామయ్య, సుబాన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడి భవనాల వివరాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడి భవనాల వివరాలు ఇవ్వాలని ఐసిడిఎస్ అధికారిని ఎస్.వసంతబాయి అన్నారు. అంగన్‌వాడీ టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారిని మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడి భవనాలు ఎక్కడైనా మరమ్మతులు నోచకోకుండా ఉన్నటువంటి వాటి భవనాల వివరాలు ఇవ్వాలని తెలిపారు. అంతకుముందే అంగన్‌వాడీకి సంబంధిత రికార్డులను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సంబంధిత టీచర్లు పాల్గొన్నారు.

ట్యాంకు నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపల్ పరిధిలోని సుండుపల్లి రోడ్డు పాత మున్సిపల్ ఆఫీస్ వద్ద రెండు లక్షల 50 వేల లీటర్ల ట్యాంకు కాల పరిమితి అయిపోవడం వల్ల ఆ ట్యాంక్ పూర్తి నేలమట్టం చేసి దాని స్థానంలో మూడు కోట్ల 50 లక్షల రూపాయలతో 15 లక్షల లీటర్ల కొత్త ట్యాంక నిర్మాణం కోసం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాయచోటి మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ భాష ట్యాంక్ నిర్మాణం కోసం భూమి పూజ చేయడమైనది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్ కౌన్సిలర్లు గౌస్ ఖాన్, కొలిమి చాన్, కొలిమి హరూన్, రౌనాక్ హుస్సేన్ వైఎస్ఆర్ సీపీ నాయకులు సయ్యద్ షబ్బీర్, ఫయాజ్ అహ్మద్, ఎస్పీఎస్ రిజ్వాన్, ఇర్ఫాన్, సుగవాసి శ్యాం, జానం రవీంద్ర యాదవ్, పట్టణ అధ్యక్షుడు రియాజుర్ రెహమాన్, జేసీఎస్ ఇన్చార్జి నిసార్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ సతీష్ కుమార్, పబ్లిక్ హెల్త్ ఏ ఈ సుబ్బరాయుడు, మున్సిపల్ డిఈ సుధాకర నాయక్, మున్సిపల్ ఏఈ.కృష్ణారెడ్డి మరియు ప్రాజెక్టు మేనేజర్ శ్యామ్ పాల్గొన్నారు.

మందగిరి శనీశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనమలోపల్లి సమీపాన ఉన్న మందగిరి శనేశ్వర దేవాలయం నందు జిల్లా నలుమూలల నుండి కార్తీక మాసం శని త్రయోదశి విశేషమైన రోజున భక్తులు తండోపతండాలుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక శని గ్రహ పూజలు చేశారు. ఆలయ గజ స్తంభం వద్ద మహిళలు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక దీపారాధనలతో పూజలు చేశారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు మీడియా సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ మాట్లాడుతూ త్రయోదశి సందర్భంగా శనీశ్వర మూల విరాట్ కు శని గ్రహ, తొలిగిపోవడానికి పవిత్రమైన రోజు కార్తీక మాస శనివారం అని తైలాభిషేకం చేసిన వారికి శని గ్రహ దోషాలు తొలగిపోతాయని ఆయన అన్నారు

వైభవంగా అయోధ్య అక్షయతల శోభాయాత్ర

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : అయోధ్య నుండి పూజలందుకొని వచ్చినటువంటి అక్షతలకు శనివారం రోజు ఉదయం పోరుమామిళ్ల పట్టణంలోని విశ్వహిందూ పరిషత్, మరియు పరిసర మండలాలలోని సమరసత సేవ ఫౌండేషన్, జనహిత ఏకల్ విద్యాలయ,ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కార్యకర్తలు, కోలాటంసభ్యులు, దేవాలయ కేంద్రాలుగా ఉన్న శ్రీరామ భజన మండలి సభ్యులు మరియు పట్టణంలోని ప్రముఖులు పెద్ద ఎత్తున వేలాదిగా హాజరై కోలాటాలు భజనలు చేసుకుంటూ పట్టణం మార్మోగిపోయింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శివరామ కృష్ణానంద సరస్వతి స్వామి వారు పట్టణంలోని అనేకమంది ప్రముఖులు హాజరై స్వాగత కార్యక్రమాన్ని గిరి నగర్ కాలనీలోని శ్రీ పట్టాభిరామ స్వామి దేవస్థానం నుండి ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విషయం ఎందుకు పరిషత్ పాలకొలను శ్రీనివాసులు రెడ్డి సుబ్బరాయుడు తిరుపతయ్య బాల రంగయ్య రామకృష్ణారెడ్డి కుర్ర చిన్న కృష్ణయ్య సెట్టెం చెన్నయ్య, అక్కి శెట్టి శ్రీనివాసులు, పెద్దయ్య స్వామి రామకోటి, వెంకటేశ్వర్ రెడ్డి కేశవరెడ్డి పెద్ద ఎత్తున హిందూ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన బుడగజంగం నాయకులు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బేడా బుడగ జంగం హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వైసీపీ యువజన జిల్లా కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో కడపకు వచ్చిన కేంద్ర సోషల్ వెల్ఫేర్ మంత్రి నారాయణస్వామిని కలిసి కడప కలెక్టర్ సమక్షంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పస్తం అంజి మాట్లాడు తూ ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి బేడా బుడగ జంగం వారికీ క్యాస్ట్ సరిటిఫికెట్స్ లేదని వెంటనే కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్ లో సెప్టెంబరు 25వ తేదిన బేడా బుడగ జంగం కులం వారిని తిరిగి ఆమోదం తెలిపి ఎస్సి జబితాలో చేర్చి కేంద్ర మంత్రి అయిన మీకు పంపిందని తమరు సోషల్ వెల్ఫేర్ మంత్రి గనుక ప్రధాన మంత్రి మోడీతో మా సమస్యలను మాట్లాడి జరగబోయే పార్లమెంటులో ఆమోదించి మాకు కుల ధ్రువీకరణ పత్రాలు వచ్చులాగున చూడాలని పస్తం అంజి అన్నారు. ఈ కార్యక్రమములో కే.లక్ష్మయ్య, డి.రాముడు, వెంకటేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గోరుముద్దకు జాతీయ గుర్తింపు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలలో భాగమైన జగనన్న గోరుముద్ద కార్యక్రమానికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడంతో వైసీపీకి విద్య పట్ల ఉన్న మమకారాన్ని ప్రతిబింబిస్తోందని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.షాహీద్, విద్యార్థి విభాగం జిల్లా నాయకులు బోరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం వారు స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర స్త్రీ శిశు సంక్షేమశాఖ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ జోయాఅలీరిజ్వి ఇందుకు సంబంధించిన మొదటి బహుమతిని అందించడం జరిగిందన్నారు. విద్యార్థులలో రక్తహీనతను నివారించడంలో భాగంగా వారికి ప్రభుత్వం జగనన్న గోరుముద్ద కార్యక్రమం ద్వారా రుచికరమైన పౌష్టికాహారం అందిస్తోందని వారు గుర్తుచేశారు. తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా మెనూ ఏర్పాటు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు జగనన్నకు అండగా నిలవాలని వారు వినతి చేశారు.

రామచంద్రారెడ్డి కుటుంబానికి తులసిరెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండలం గొల్లపల్లి సమీపంలో శుక్రవారం విద్యుత్ షాకునకు గురై మృతి చెందిన విద్యుత్ జెఎల్ఎమ్ చాపాటి రామచంద్రారెడ్డి కుటుంబాన్ని శనివారం పీసీపీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి పరామర్శించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రామచంద్రారెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కన్నీరు మున్నీరవుతున్న రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. తులసిరెడ్డి మాట్లాడుతూ రామచంద్రారెడ్డి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రామచంద్రారెడ్డి కుటుంబానికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరించాలని ఆయన కాంగ్రెస్‌పార్టీ తరుపున కోరారు. ఆయన వెంట సింగం రామకృష్ణారెడ్డి (మదనపల్లె), అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న తదితరులు ఉన్నారు.

శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

- ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే అభ్యుదయ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ బి. కృష్ణారావు ఐపిఎస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చక్కటి ప్రణాళికను సిద్ధం చేసుకుని ఇంజనీరింగ్ మరియు మేనేజ్మెంట్ విద్యను అభ్యసించాలని , తద్వారా అనుకున్న లక్ష్యాన్ని అధిరోహించి తల్లిదండ్రుల,అధ్యాపకుల కీర్తిని ఇనుమడింపజేసి ,సమాజాభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు . కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకొని ఉన్నత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని, నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఉద్యోగ ఉపాధి విస్తరణ దిశగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమానికి హాజరైన వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రఘు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మరియు దేశ సంపద యువత అని కావున విద్యార్థిని విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించి దేశ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర పిఆర్టియు శాఖ విభాగానికి చెందిన శ్రీనివాసరాజు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతంలో సాంకేతిక కళాశాలను స్థాపించి పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందిస్తున్న శ్రీ సాయి కళాశాల యాజమాన్యాన్ని మరియు కళాశాలలో ర్యాగింగ్ రహిత మరియు ఒత్తిడి లేని విద్యను అందిస్తూ, యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను మరియు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం .సుధాకర్ రెడ్డి కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రంలో గత 23 సంవత్సరాల నుండి యూనివర్సిటీ పరిధిలో అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తూ ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించిన ఘనత శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు దక్కుతుందని అభిప్రాయపడ్డారు .ఈ కళాశాల విద్యార్థిని విద్యార్థులు దేశ విదేశాలలో, ప్రభుత్వ, అఖిలభారత స్థాయి, ప్రైవేటు రంగాలలో, బ్యాంకింగ్ ,సాఫ్ట్వేర్, ఇస్రో వంటి సంస్థల యందు ఉన్నత స్థానాలలో స్థిరపడ్డారని తెలియజేశారు. ఈ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో గోల్డ్ మెడల్స్ మరియు ప్రతిభా పురస్కారాలను అందుకొని కళాశాల స్థాయిని యూనివర్సిటీ స్థాయిలో ఇనుమడింప చేశారని పేర్కొన్నారు .ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని లక్ష్య సాధనకు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగముల నుండి అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినులు పార్వతి ప్రియ మరియు హర్షిత లను అభినందిస్తూ ల్యాప్ టాప్ కంప్యూటర్స్ ను బహుకరించారు. ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ ,ఎంబీఏ విభాగాల యందు యూనివర్సిటీ పరీక్షల యందు ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు . ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

29న సర్వరాయి సాగర్ సందర్శన పేరిట బిజెపి పోరుబాట

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సర్వరాయి సాగర్ సందర్శన పేరిట బిజెపి పోరాట కార్యక్రమం చేపట్టబోతున్నామని బిజెపి జిల్లా అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి తెలిపారు. శనివారం ఈ సందర్భంగా కడప నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. 25000 ఎకరాలకు సాగునీరు, త్రాగు నీరు అందించడం కోసం సర్వారాయ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు రైతులకు ఉపయోగ పడటం లేదని మండిపడ్డారు. నీరు అందక పోగా రైతులకు నష్టం జరుగుతుందని అందుకే బీజేపీ పోరుబాట చేపట్టడం జరుగుతుందన్నారు. ఏళ్లు గడుస్తున్నా పంట కాలువలు ఏర్పాటు చేయలేని రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని దుయ్యబడ్డారు. కాలువలు నిర్మాణం జరగక పోవడం వల్ల ఒక్క ఎకరాకు కూడా నీరు అందటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. సర్వా రాయ సాగర్ నీరు కొంత మంది ఫ్యాక్టరీ లకు మాత్రమే ఉపయోగపడుతుందని రైతులకు ఏమాత్రం ఉపయోగపడలేదని మండిపడ్డారు. చేపల చెరువుల కోసం నీటిని నింపడం వల్ల ఊటలు పుట్టి పండ్ల తోటల రైతులకు నష్టం వాటిల్లుతుం దన్నారు. వీరపునాయని పల్లె మండల ప్రజల కష్టాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ పోరుబాట కార్యక్రమానికి బీజేపీ జాతీయ నాయకులు సత్యకుమార్, రాజ్య సభ సభ్యులు సీఎం రమేష్ నాయుడు, మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి ఇతర ముఖ్య నేతలు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే జయరాములు, కడప అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుట్టి శీను, కమలాపురం అసెంబ్లీ కన్వీనర్ చంద్రమోహన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర పాల్గొన్నారు.

పక్కా గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలి:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లె : రాయచోటి నియోజకవర్గంలో పక్కా గృహాల నిర్మాణాలకు నాలుగన్నరేళ్ల పాలనా కాలంలో రూ.186 కోట్ల నిధులను ప్రభుత్వం వ్యయం చేసిందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం సంబేపల్లె మండలం నారాయణ రెడ్డి గారిపల్లె సచివాలయంలో హౌసింగ్ అధికారులతో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, సర్పంచుల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రా రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్ రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డిలతో కలసి శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పక్కా గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖాధికారులను శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులలో ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. లబ్ధిదారులకి బిల్లులు పెట్టటానికి జియో ట్యాగ్ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని ప్రజల నుంచి ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్‌లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సాంబశివయ్య, ఇంచార్జి ఈఈ పూల చంద్రశేఖర్, అన్ని మండలాల ఎఈలు, సర్పంచ్ పూజల అలివేలమ్మ నాగరాజు యాదవ్, ఎంపిటిసి రాజకుమారి రఘు, వసంత శ్రీనివాసులు రెడ్డి, ఎంపిటిసి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా సీతారాముల ప్రతిష్ఠ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం, రాఘవరాజుపురం గ్రామపంచాయతీలోని ఆర్.రాచపల్లిలో భక్తుల కైంకర్యంతో గ్రామ ప్రజల సహకారంతో శ్రీశ్రీశ్రీ సీతారాముల వారి నూతన ఆలయం ప్రారంభోత్సవం,చిత్ర పటము ప్రతిష్ట మహోత్సవం రాచపల్లి గ్రామ వాస్తవ్యుల అధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది.చుట్టుపక్కల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో హెూమం, వ్రతం కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.రాములవారి గుడి సమీపంలోని ప్రధాన రహదారి పక్కన పంచముఖ ఆంజనేయస్వామి బండను భక్తి శ్రద్ధలతో ప్రతిష్టించారు.రాచపల్లి గ్రామం కొత్త కళ సంచరించు కుంది.మద్యాహ్నాం భక్తులకు అన్నదానం వితరణ చేశారు.భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహణ పెద్దలు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

కడప ఐటీఐ కాలేజీలో ఉచిత శిక్షణా కోర్సులు

విశాలాంధ్ర- వల్లూరు : కడప కాగితాలపెంటలోని ప్రభుత్వ ఐటీఐలో (పీఎంకేవీవై) పథకం ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా ఎలక్ట్రికల్ డొమెస్టిక్ సొల్యూషన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్), ఫిట్టర్, ఫాబ్రికేషన్ కోర్సులు డిసెంబర్ మొదటివారం నుండి ప్రారంభించబడును. 18 సంవత్సరాలు నిండి 10వ తరగతి ఆపైన విద్యార్హత కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఎవరైనా ఈ మూడు నెలల షార్ట్ టర్మ్ కోర్సులలో చేరవచ్చును. మరిన్ని వివరాలకు 9000366621, 9505965504 నెంబర్లకు సంప్రదించవచ్చని ప్రభుత్వ ఐటీఐ అసిస్టెంట్ డైరెక్టర్ కె.రత్నరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత యునాని వైద్య శిబిరం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని తాలీమ్ సమీపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ. యునాని విభాగంలోని ఒంటిమిట్ట వారి ఆధ్వర్యంలో ఉచిత యునాని వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా కమలాపురం పెద్ద దర్గా యువ నాయకుడు ఇస్మాయిల్ జావిద్ హుస్సేన్ మత పెద్దలు హాజరయ్యారు.